W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-12-2025





## జిల్లాలో గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలుతున్నాయి

### రేగా కాంతారావు

నేడు ఇసుక, గంజాయి, గుడుంబా, డ్రగ్స్ మాఫియాల కేంద్రంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిం చారు. జిల్లాలో నేరగాళ్లు, రౌడీ సీటర్లు రెచ్చిపోతుంటే పాలకులు, మంత్రులు మాత్రం చేతులు దులుపుకుం టున్నారం టూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండ గట్టారు.



## మేలోనే మండల పరిషత్ ఎన్నికలు..?

- స్పష్టతనిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- ముందుగా అసెంబ్లీ సమావేశాలు.. ఆ తరువాత ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన తరువాతనే మున్సిపల్ ఎన్నికల
- రిజర్వేషన్ల డ్రాఫ్ట్ లిస్ట్ ను సీఎంకు అందజేసిన అధికారులు..?
- ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు

05




04

## అడవి మార్గానికి గేటు పడింది..!

మణుగూరు, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇసుక మాఫియా చేతుల్లో రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అధికార యంత్రాంగం కీలుబొమ్మలుగా మారారా..? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇసుక రవాణా కోసం మాఫియా ఆడిన బొమ్మలాటలో ప్రతి ఒక్కరూ పావులైనట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి.





# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

- ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం
- రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి
- ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సభ
- జిల్లాలో 70 శాతం పంచాయతీలు క్లీన్ స్వీప్.. శ్రేణుల్లో ఉత్సాహం

భద్రాద్రి బ్యూరో, మహా

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది.

07

### 'నేనున్నానంటూ' హామీ

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. "మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా" అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలం

**బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయం: నామ**



**ఖమ్మం, మహా:** తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలంగా ఉందన్న విషయం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యత, ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఘన విజయం సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మరోసారి చూడాలనే ఆకాంక్ష బలంగా ఉందన్నారు. అధికార పార్టీ ఆగడాలకు తట్టుకొని కూడా బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి గెలుపొందిన ప్రజాప్రతినిధుల విజయం అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని అన్నారు. ఒత్తిళ్లు, బెదిరింపులు, అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయమన్నారు. గ్రామ పాలనలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని మరింత బలపర్చే విధంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలై గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు.

# "వీబీ జీ రామ్ జీ" వద్దే వద్దు



**ఖమ్మం, మహా:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ( ఎంజీఎన్ఆర్ జీఏ)ను రద్దు చేసి "వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్ ( వీబీ-జీ రామ్ జీ ) బిల్లు -2025ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన గురువారం కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపుమేరకు ఆ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, విపక్ష ఎంపీలతో కలిసి పార్లమెంట్ ఎదుట నిరసన తెలిపారు. ఉపాధి హామీ పథకం రద్దు, జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగింపును తీవ్రంగా ఖండించారు.

# సింగరేణి రైల్వే ట్రాక్ రక్షణ కమిటీ తనిఖీ..



**మణుగూరు, మహా:** సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని సింగరేణి రైల్వే ట్రాక్‌ను గురువారం రక్షణ తనిఖీ బృందం సందర్శించింది. బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్ జి కృష్ణమూర్తి కన్వీనర్‌గా రక్షణ తనిఖీ బృందం మణుగూరు ఏరియాలోని సింగరేణి రైల్వే ట్రాక్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. కేసీఎచ్‌పీ అధికారుల నేతృత్వంలో, సివిల్ అధికారుల పర్యవేక్షణలో, దక్షిణ మధ్య రైల్వేకు అనుసంధానంగా మణుగూరు ఏరియాలో సింగరేణి రైల్వే ట్రాక్ నిర్వహణలో అమలు చేస్తున్న భద్రతా చర్యలను తనిఖీ బృందం నిశితంగా పరిశీలించింది. ప్రమాదాల నివారణకు సంబంధించి కార్మికుల్లో యాజమాన్యం కల్పిస్తున్న అవగాహనపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. స్వీయ రక్షణ, ట్రాక్ నిర్వహణ భద్రత అంశాలపై కాంట్రాక్ట్ కార్మికులతో నేరుగా మాట్లాడిన అధికారులు పలు ప్రశ్నలు వేసి వారి అవగాహన స్థాయిని పరిశీలించారు. భద్రతా ప్రమాణాల అమలుపట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు ఉత్తమ సేవలందించిన రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ప్రశంసిస్తూ బహుమతిని అందజేశారు.



# రాహుల్ ,సోనియా గాంధీలపై బీజేపీది కక్ష సాధింపు చర్య

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం, మహా:** కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డు పెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీపై వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. ఢిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీ కి చెంప పెట్టు వంటిదని అన్నారు.కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించి ఢిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిది అని అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగ బద్ద సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు.అనంతరం శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, స్వంత పూచీకత్తుపై విడుదల చేయనైనది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య,రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందుతుడికి 10 ఏండ్ల జైలు శిక్ష

**ఖమ్మం, మహా:** గంజాయి కేసులో నిందుతుడికి 10 ఏండ్ల జైలు శిక్ష.....50 వేలు జరిమానా విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... 2023 ఏడాది అక్టోబర్ 27 న ఖమ్మం రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో ఆటో నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో లో నుండి దిగి అనుమానస్పదంగా వెళ్తున్న వ్యక్తిని అదుపులో తీసుకునే తన వద్ద ఉన్న బ్యాగు తనిఖీ చేయగా 10 కిలోల గంజాయి దొరికింది. విచారించగా జల్సాలకు అలవాటు పడి, అక్రమార్జన కోసం గంజాయి సరఫరా చేస్తున్నట్లు విచారణ వెల్లడైంది. నిందితుడు ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన నరపొంగు కళ్యాణ్ (21)గా గుర్తించి ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎన్ డి పి ఎస్ , 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. పాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారులు



ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ వెంకయ్య కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, మహా:** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, గురువారం ఖమ్మం నగరం 14వ డివిజన్ గోపాలపురం నందు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన బీటి, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర్ణంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాదారులు, రౌడీలను నగరానికి దూరంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుత పాలనలో అక్రమ కేసులు, భూ కబ్జాలు, మట్కా, గంజాయి ఎట్టి పరిస్థితుల్లో ఉండవని మంత్రి స్పష్టం చేశారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతారని, దౌర్భాగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందని, దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం 50 కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి నెలలో మరో 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. గోపాలపురంలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు మూడు నెలల లోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి కాని పక్షంలో మరిన్ని నిధులు మంజూరు కావని, చేసే పనిలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పది కాలాల పాటు చేసిన పని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంట పడి నాణ్యతతో ఎవరు పూర్తి చేయిస్తారో, ప్రజలలో వారికి ప్రాబల్యం పెరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో అటువంటి వారు విజయం సాధిస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఇబ్బందులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా నాయకత్వం పని చేయాలని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని, రాజకీయంగా ఎటువంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదని మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 14వ డివిజన్ నందు 2 కోట్ల 25 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారని, కిలో మీటర్ మేర సిసి డ్రెయిన్, 2 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి భవనం, ఓపెన్ జిమ్ ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గోపాలపురం డివిజన్ నందు పూర్తి చేశామని, ఖమ్మం నగరానికి ఇటీవలె మంజూరైన 50 కోట్ల గ్రాంట్ లో 14వ డివిజన్ కు కోటి రూపాయలు కేటాయించామని, దీనికి సంబంధించి పనులు త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.



## తల్లాడ సర్పంచ్ నాగేశ్వర రావు (చిన్నబ్బాయి)ని సన్మానించిన శ్రీనివాస రెడ్డి

**తల్లాడ, డిసెంబర్, 18 (మహా):** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని దగ్గుల కుటుంబ సమేతముగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి. ఈ సందర్భంగా దగ్గుల. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా 777 ఓట్లు మెజారిటీ రావడం చాలా ఆనందంగా ఉంది అని, గెలుపుకి సహకరించిన నాయకులూ తెలుగుదేశం పార్టీ, బి ఆర్ యస్ పార్టీ నాయకులకి,కార్యకర్తలకు అభిమానులకి, కష్ట పడిన ప్రతి ఒక్క కార్యకర్త కు అందరికీ కృజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గా గెలిచిన చిన్నబ్బాయి అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయితీ అభివృద్ధి కి కృషి చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి పూలమాలు వేసిన సర్పంచ్ స్వప్న

**తల్లాడ,మహా:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు అందరు కలిసి పాత మిట్టపల్లి గ్రామపంచాయతీ పోట్రు శరత్ వారి సతీమణి స్వప్న సర్పంచిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా జక్కంపూడి కృష్ణమూర్తి కి విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు వారిలో బిల్లుపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి,కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెలవెంకటేశ్వరావు,రామచంద్రాపురం తోట రామారావు, గెలిచినా అభ్యర్థులు అందరూ కలిసి సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ ని మర్యాద పూర్వకం గా కలవటం జరిగింది ఈ కార్యక్రమం లో మిట్టపల్లి, నూతనకల్లు, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, రామచంద్రపురం, అంబేద్కర్ నగర్, పినపాక ఈ గ్రామ సర్పంచ్ లూ అందరూ కలిసి సత్కారించడం జరిగింది ఈ కార్యక్రమం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులూ జక్కంపూడి కిషోర్, సామినేని రామఆపరావు, దీవెల కృష్ణయ్య దిరిశాల సత్య నారాయణ, పోటు శరత్, గుర్రం శ్రీను సర్పంచ్ గణేషుల రవి, అడపా అనిల్ , బేగ్ నాగుల్ మీరా,పాల్గొన్నారు.





## కుర్నవల్లి సర్పంచ్ని సన్మానించిన ఐలూరి బాబు రెడ్డి బృందం

**తల్లాడ, మహా:** తల్లాడ మండల పరిధిలో గల కుర్నవల్లి గ్రామం నుండి నూతన సర్పంచిని సన్మానించిన ఐలూరి బాబు రెడ్డి కుర్నవల్లి,కాంగ్రెస్ నాయకులు స్వీట్లు తినిపిస్తూ, మన ఊరికి మంచి పేరు తేవాలని, మన ఊరు సమస్యలన్నీ తీర్చాలని చెప్పి కుర్నవల్లి, గ్రామపంచాయతీని తీర్చిదిద్దాలని చెప్పి ఆమెను అభినందించారు. పాల్గొన్న వారు, ఐలూరి బాబు రెడ్డి, గంట వెంకటాచారి, అల్లూరి వెంకట కోటారెడ్డి ఐలూరి శ్రీనివాస్ రెడ్డి ఐలూరు ప్రదీప్ రెడ్డి బిక్షాలు ఎక్కిరాల వీరస్వామి ఎక్కిరాల శీను ఇనపనూరి బసవయ్య జయరాజు గుర్రాల లక్ష్మారెడ్డి ఐలూరు వేణుగోపాల్ రెడ్డి ఐలూరి సత్యనారాయణ రెడ్డి వైస్ సర్పంచ్ ఇనపనూరి సులోచన వార్డు నెంబర్ ఎస్కే లాల్ బల్లపోవు రామకృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

**ఖమ్మం, మహా:** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో డిసెంబర్ 27, 28 తేదీలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బాల్ బాడ్మింటన్ లెజెండర్ ప్లేయర్ అండ్ కోచ్ పులి రామస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు బిబిఎఫ్ఐ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం డిసెంబర్ 27, 28 (శని, ఆదివారం)లలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అన్నారు.

# అటవీ శాఖ చర్యలపై ఆగ్రహం



**అశ్వారావుపేట, మహా:** చట్టం ఉద్దేశం నేరాన్ని అరికట్టడం. కానీ చట్టం పేరుతో తప్పు చేయని వారిని భయపెట్టడం చట్టపరమైన అధికారం కాదు. ఈ మౌలిక సూత్రాన్నే దమ్మపేట అటవీ రేంజ్‌లో జరిగిన తాజా ఘటన ప్రశ్నిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలంలో బుధవారం చోటుచేసుకున్న ఈ సంఘటనను కేవలం ఒక అటవీ కేసుగా పరిమితం చేయలేం. ఇది అధికార వినియోగానికి ఉన్న హద్దులు ఎక్కడ ముగుస్తాయో తెలియజేసే ఉదంతంగా మారింది. అశ్వారావుపేట మండలంలోని సున్నంబట్టి అటవీ ప్రాంతం దమ్మపేట అటవీ రేంజ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో నారవేప చెట్లు నరికిన ఘటనకు సంబంధించి మణి అనే వ్యక్తి పరారీలో ఉన్నాడన్న అనుమానంతో అటవీశాఖ అధికారులు అతని నివాసానికి వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో, నిద్రిస్తున్న అతని చిన్న కుమారుడిని అశ్వారావుపేట అటవీ రేంజ్ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఉదయం తీసుకెళ్లిన బాలుడిని సుమారు 12 గంటలకు పైగా కార్యాలయంలోనే ఉంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నేరం చేసిన వ్యక్తిని పట్టుకోవాల్సిన బాధ్యత అధికారులదే. కానీ నిందితుడు దొరకలేదన్న కారణంతో అతని కుమారుడిని నిర్బంధించడం ఏ విధంగా విచారణ పద్ధతిగా పరిగణించవచ్చని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై దమ్మపేట అటవీ రేంజర్ శ్రీనివాసరావు స్పందిస్తూ, ఇంట్లో ఎవరూ లేకపోవడంతో బాలుడిని కార్యాలయానికి తీసుకొచ్చామని వివరణ ఇచ్చారు.

## రాంరెడ్డి కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ



**కూసుమంచి , మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతదేహాన్ని ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్‌లో గురువారం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి ప్రాంతంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎండీ హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## పైసలు పాయె.. ఫలితం లేకపోయే!

**నేలకొండపల్లి, డిసెంబర్ 18 మహా:** ఎలాగైనా పంచాయతీ ఎన్నికల్లో గట్టెక్కుతామనే అతి విశ్వాసంతో రెండో విడతలో పోటీకి దిగిన పలువురు ఓటమితో డీలాపడ్డారు. ప్రజల్లో తమకు మంచి గుర్తింపు ఉందని, ఇది ఓట్లు తెచ్చిపెడుతుందని, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల మద్దతు ఉంటే ఇక విజయం నల్లేరుపై నడకే అని భావించిన పలువురు ఓటమితో భంగపడ్డారు. ఆయా పార్టీల్లోని సర్పంచ్ అభ్యర్థులు తమ ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారు. మంచి ఫాలోయింగ్ ఉందని భావించి ఎన్నికల బరిలోకి దిగి పలువురు చిత్తుగా ఓడిపోయారు. తాము చేసిన పనులను చూసి తిరిగి ప్రజలు పట్టం కడతారని భావించి పలువురు తాజా మాజీ సర్పంచ్, తాజామాజీ ఎంపీటీసీలు ఎన్నికల్లో పోటీకి దిగినా వారిని ప్రజలు ఆదరించలేదు. దీంతో వారు నిరాశకు గురికాక తప్పలేదు. ఓటమిపాలైన వారు తీవ్ర మనోవేదకు గురయ్యారు. ఎన్నికల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టిన పైసా పాయే, ఓటమి పాలవడంతో పరువు కూడాపాయేటర్లను మచ్చిక చేసుకునేందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందుకెళ్లిన అభ్యర్థులు పరాజయ భారంతో చేసిన ఖర్చులు లెక్కలేస్తున్నారు. కుల సంఘాల వారీగా ఓటర్లకు పంపిణీ చేసిన డబ్బు డబ్బు ఓట్లను రాల్చడం ఏమైందనే ఆవేదనకు లోనవుతున్నారు. ఓటుకు రూ.500 నుంచి 3 వేల వరకు పంపిణీ చేశారు. ఇంకా కుల సంఘాలకు, యువజన సంఘాలకు, స్నేహితులకు మందు పార్టీలు అదనం. మహిళా ఓటర్లకు చీరల పంపిణీ, వెండి ఆభరణాలు, చికెన్, మటన్, లు, మిక్సీలు దేవుడి లడ్డులను పంపిణీ చేసిన అభ్యర్థుల గెలుపు అంచుల వరకు వెళ్లి ఓడిపోవడంతో అవాక్కయ్యారు.

# అడవి మార్గానికి గేటు పడింది

### అనుమతి పేరుతో రహదారి ఏర్పాటు తెలిసిందే..

- ఆలస్యంగా మేల్కొన్న అటవీ అధికారులు..
- అనుమతి లేదని గేటు నిర్మాణం..
- ఇసుక మాఫియా చేతిలో బోల్తాపడిన అధికార యంత్రాంగం..



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇసుక మాఫియా చేతుల్లో రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అధికార యంత్రాంగం కీలుబొమ్మలుగా మారారా..? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇసుక రవాణా కోసం మాఫియా ఆడిన బొమ్మలాటలో ప్రతి ఒక్కరూ పావులైనట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లాస్థాయి అధికారుల కమిటీ సమావేశంలో అడవిలో మార్గానికి తీర్మానం జరిగిందని, ఆ మేరకు జిల్లా కలెక్టర్ అనుమతులు ఇచ్చారని పేర్కొంటూ మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం, మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట ప్రాంతాల్లో అడవిని నరికి రోడ్డు నిర్మించిన విషయం తెలిసిందే. ఈ మార్గం ద్వారా ఇసుక లారీల రాకపోకలకు అనుమతి ఇచ్చి, ఒక్కో లారీ నుంచి రూ.100లు వసూలు చేసి ఆ మొత్తాన్ని అటవీ అభివృద్ధికి వినియోగిస్తామని అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. తక్కువ వ్యవధిలోనే ఈ మార్గం ద్వారా సుమారు పది లక్షల రూపాయలకు పైగా వసూలు చేసినట్లు సమాచారం. ఈ విధానం సరైనదని భావించిన అటవీ అధికారులు సింగరేణి జీఎం కార్యాలయం రహదారిపై బొగ్గు లారీల నుంచి కూడా వసూళ్లు ప్రారంభించగా, అది తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో అసలు కథ వెలుగులోకి వచ్చింది. రహదారి ఏర్పాటు, అటవీ అభివృద్ధి పేరిట లారీల నుంచి నగదు వసూలు చేయడం చట్టబద్ధం కాదన్న అంశంపై మీడియాలో వరుస కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో రహదారి నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అనుమతులు లేవన్న విషయం బయటపడటంతో అటవీ అధికారులు లారీల రాకపోకలను నిలిపివేశారు.

### అడవి మార్గానికి గేటు పడింది..

ఇసుక మాఫియా మాయలో పడిన ప్రభుత్వ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది ఆలస్యంగా మేల్కొన్నారు. అనుమతులు లేవన్న విషయం స్పష్టమవడంతో రాకపోకలను అడ్డుకుంటూ గురువారం రోజున అడవి మార్గంలో ఇనుప గేటు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే తొలగించిన చెట్లను తిరిగి నాటకుండా, భవిష్యత్తులో రాకపోకలకు అవకాశం ఉండేలా ఇనుప గేటు ఏర్పాటు చేయడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అనుమతి ఇస్తే ఇదే రహదారిని మళ్లీ వినియోగించే యోచన ఉందా..? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ఇసుక మాఫియా చేతిలో అధికార యంత్రాంగం ఇంకా ఎన్ని విచిత్రాలు చేయనుందో వేచి చూడాల్సిందే.

## నాగేశ్వర రావు(చిన్నబ్బాయి)ని సన్మానించిన తల్లాడ గౌడ సంఘం

**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచిన పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) నీ ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు, ఈ కార్యక్రమం లో మొక్క బసవయ్య, బొడ్డు. రామ లక్ష్మణ్, గుండ్ల.వెంకటి, మొక్క కృష్ణార్జున్, బొడ్డు. వేంకటేశ్వర రావు, మల్లయ్య, మొక్క.తిరుపతి రావు, సైదులు, మొక్క శ్రీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం



**మణుగూరు, మహా:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సందడి చేశాయి. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో మణుగూరు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతం పలికే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచులు, మండల స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ జెండాలు, నినాదాలతో కొత్తగూడెం వీధులను కదిలించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మరింత ఊపొస్తుందన్న ఆశాభావాన్ని నాయకులు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి పాలన సాగిస్తోందని, రాబోయే రోజుల్లో కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందన్నారు.

# మేలోనే మండల పరిషత్ ఎన్నికలు?

- స్పష్టతనిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- ముందుగా అసెంబ్లీ సమావేశాలు.. ఆ తరువాత ఎన్నికలు
- బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన తరువాతనే మున్సిపల్ ఎన్నికల
- రిజర్వేషన్ల డ్రాఫ్ట్ లిస్ట్ ను సీఎంకు అందజేసిన అధికారులు..?
- ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు

**కూసుమంచి, మహా:** మండల పరిషత్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది.. ఒక వైపు ఎన్నికల సంఘం, మరో వైపు ప్రభుత్వం మండల పరిషత్ ఎన్నికలను నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వచ్చిన సందర్భంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను కూడా త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే ఎన్నికల కమీషన్ కూడా త్వరగా ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే జనవరిలో నిర్వహించాలా..? ఏప్రిల్ లో నిర్వహించాలా..? అనే విషయంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అదే ఊపులో ఉన్నారు. పంచాయతీ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు రావడంతో ఆ ఎన్నికలను కూడా పూర్తి చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అంగీకరిస్తే జనవరిలోనే ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించే అవకాశం లేకపోలేదు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలపై క్లారిటీ ఇచ్చారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై స్పష్టతనిచ్చారు. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చించాలని, ప్రతి పక్షాలకు కూడా సమయం ఇస్తామని, వారితో, ఎమ్మెల్యేలతో చర్చించిన తరువాతనే పరిషత్ ఎన్నికలను నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై మరోసారి అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో చర్చించిన తరువాతనే ఎన్నికలను నిర్వహిస్తామని తెలిపారు. దీంతో కచ్చితంగా పరిషత్ ఎన్నికలు కచ్చితంగా ఆలస్యమయ్యే అవకాశం ఉంది.




### ఏప్రిల్, మేలోనే పరిషత్ ఎన్నికలు

అసెంబ్లీ సమావేశాలు తర్వాతనే పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. సీఎం చెప్పిన ప్రకారం శీతాకాల సమావేశాలు జనవరి, పిబ్రవరి మాసంలో జరుగుతాయి. సుమారు పదిహేను రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో బడ్జెట్ ప్రకటించే అవకాశం ఉంది. ప్రభుత్వం కొన్ని హామిలను ఇచ్చింది.. ఆ హామిలను సైతం అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. అలా జరిగితే పిబ్రవరి వరకు ఆ పథకాలను అమలు చేసే అవకాశం లేకపోలేదు. ఇక పిబ్రవరి, మార్చిలో విద్యార్థులకు పరీక్షల సమయం. ఆ సమయంలో ఎన్నికలను నిర్వహించే అవకాశం లేదు. దీంతో కచ్చితంగా ఏప్రిల్, మే నెలలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. జూన్, జులై మాసంలో మున్సిపల్ ఎన్నికలు, ఆగస్టులో సొసైటీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే 2026లో నియోజకర్గాల పునర్విభజన ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి ఏడాది పాటు ఆ ప్రక్రీయపై నాయకులు ద్రుష్టి పెట్టే అవకాశం ఉంది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికల వైపు ఎమ్మెల్యేలు, నాయకులు ద్రుష్టి పెట్టనున్నారు. అందుకే ఇవ్వన్ని ద్రుష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్త సంవత్సరంలోని ఏప్రిల్, మే మాసంలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉంది. చూద్దాం మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ఏ మాసంలో నిర్వహిస్తుందో..? వేచి చూడాల్సిందే..?



## పెరిక శ్రీలేఖకి శుభాకాంక్షలు తెలిపిన భద్రరాజు

**తల్లాడ, డిసెంబర్, 18 (మహా):** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ బి ఆర్ యస్ బలపరిచిన తెలుగుదేశం పార్టీ 2 వ వార్డు మెంబర్ పెరిక. శ్రీలేఖ (ధూపాటి భద్రరాజు) కి సంబంధించిన వార్డు 174 ఓట్ల మెజారిటీ తో గెలవడం జరిగింది. వార్డు మెంబర్ పెరిక. శ్రీలేఖ కి శుభాకాంక్షలు తెలిపి స్విట్ తినిపించిన ధూపాటి భద్రరాజు దంపతులు,ఈ విజయానికి సహకరించిన నా రెండవ వార్డు కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు,అందరికీ హృదయ పూర్వక కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెరిక. కిట్టు, తాటికొండ.సత్యనారాయణ చారి, బొడ్డు. శ్రీను, జక్కుల. భద్రం, నేర్సుల. భద్రయ్య, క్రిష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పుసాక సర్పంచ్ వర్స మంగమ్మ



**బూర్గంపహాడ్ మహా:** ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మండల పరిధిలోని ఉప్పుసాక సర్పంచ్ వర్ష మంగమ్మ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆమెను పరిచయం చేశారు. ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేయాలని గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చుకుంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ,భజన ప్రసాద్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం ఆధ్యాత్మికతపై అవగాహన కలిగి ఉండాలి



**బూర్గంపహాడ్ మహా:** సనాతన ధర్మం పురాణాలు ఆధ్యాత్మికత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ అన్నారు. శ్రీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ సోషల్ మీడియాలో కిడ్స్ పోటీలు గత రెండు నెలల నుండి నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి సారపాక లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ నందు గురువారం బహుమతులు ప్రధానం చేశారు. టర్మ్ ఫోర్ లో నిర్వహించిన క్విజ్ పోటీలలో మొదటి బహుమతి యాదవుల అనిత రెండవ బహుమతి భానుచందర్ మూడవ బహుమతి ఆకుమల లక్ష్మి గెలుచుకున్నారు వారికి బహుమతులు ప్రధానం చేశారు. 60 కి పైగా మార్కులు వచ్చిన వారికి ప్రత్యేక బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొని 40 కి పైగా మార్కులు వచ్చిన వారికి దేవుని ఫోటో ప్రశంసా పత్రం అందించారు. అనంతరం మరోసారి లైవ్ క్విజ్ ఏర్పాటు చేశారు లైవ్ కేసులో గెలుపొందిన పదిమందికి ప్రత్యేక బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్ ,గోవర్ధన్, ప్రమీల ,భవాని, లక్ష్మి ,ఇందు, అనిత ,వేనీల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను విస్మరించింది

**భద్రాద్రి బ్యూరో, మహా:** కాంగ్రెస్ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జనం బాట కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న కవిత మాట్లాడుతూ తెలంగాణలో గ్యారంటీల అమలు ఏది అంటూ ప్రశ్నించారు. పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్లు ఇంతవరకు ఇవ్వడం లేదన్నారు. ఫ్రీ కరెంట్ అందరికీ వస్తలేదని చెప్పారు. భర్త చనిపోయిన వారికి పదేళ్లుగా పెన్షన్ రావడంలేదని అన్నారు. జనం బాటలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో అసలు గుర్తులే ఉండవన్నారు. పరిచయాలను మనిషిని చూసి ఓట్లు ఓట్లు వేస్తారని చెప్పారు. గ్రామస్తులకు ఎవరు పనిచేస్తారో వారిని ప్రజలు గెలిపించుకుంటారని పేర్కొన్నారు. గుర్తులు లేకుండా ఉన్న ఎలక్షన్స్ ను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. దీనికి కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లు మేము గెలిచామంటూ గొప్పలకు పోతున్నారని మండిపడ్డారు. గెలిచిన సర్పంచులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే ప్రజలే తిరగబడే పరిస్థితి ఉంటుందన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ఇక్కడ నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇల్లందులో ఉన్న హజ్రత్ నాగుల్ మీరా దర్గా విషయంలో ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ వాళ్లు చాలా ఇబ్బందులు పెడుతున్నారని ఇది మానుకోవాలన్నారు. ఇక్కడ జరిగే ఉర్సు కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని కానీ కనీస సౌకర్యాలు కూడా కల్పించటం లేదన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు దర్గా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇక్కడే రాముల వారి ఆలయం కూడా ఉందన్నారు. ఇక్కడకు వచ్చిన వారంతా రాముల వారి ఆలయం, దర్గాను సందర్శిస్తున్నారని ఇది హిందూ ముస్లింల ఐక్యతకు చక్కని ఉదాహరణ అన్నారు.



మహా పత్రిక

# బాలికను గర్భవతి చేసిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు



**పినపాక, మహా:** మండలంలో ఓ పాఠశాలలో చదువుతున్న 15 ఏళ్ల బాలికకు ఓ యువకుడు మాయ మాటలు చెప్పి గర్భవతి చేసిన యువకుడిపై పోలీసులు గురువారం ఫోక్సోకేసు నమోదు చేశారు. ఏడుల్లా బయ్యారం ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లో ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల మైనర్ బాలికను మాయమాటలు చెప్పి, భయపెట్టించి పినపాక మండలానికి చెందిన యువకుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక ప్రస్తుతం గర్భవతి అయిందన్నారు. ఈ విషయం ఆలస్యంగా బాలిక తల్లికి తెలియడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ , ఉప సర్పంచ్

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్నలు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఇరువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాలు ప్రతి గడపకు చేరేలా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని మంచి సర్పంచ్ ఉప సర్పంచ్ గా పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## ఆరోగ్యవంతమైన సమాజమే సోసైటీ లక్ష్యం



**నేలకొండపల్లి, మహా:** ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమే సోసైటీ లక్ష్యమని భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీలకు పౌష్టికాహారం కిట్లు ను సోసైటీ ఆధ్వర్యంలో అందించారు. స్థానిక వైద్యులు గర్భిణీలు ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు మాట్లాడారు...మారుముల గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సోసైటీ కృషి చేస్తుందని అన్నారు. సోసైటీ ఆధ్యర్యంలో మారుమూల గ్రామాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్యం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అర్జున్ గౌతమ్, ఎస్.గీత, మాజీ జడ్పీటీసీ మీసా ముత్తయ్య, సోసైటీ బాధ్యులు గెల్ల వెంకటరమణ గుప్తా, షేక్ భాసింసాహెబ్, కట్టెకోల చిన్నికృష్ణ. యలమద్ది లెనిన్, కె.వీ.చారీ, ఓరుగంటి నారాయణ, కొత్తా రమేష్, లక్ష్మణావు, గెల్లా జగన్మోహన్రావు, ఏఎన్యాంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు సిగ్గుచేటు



**నెలకొండపల్లి, మహా:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సిగ్గుచేటు నిర్ణయమని పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. గురువారం నేలకొండపల్లిలో ఆయన మాట్లాడుతూ..గాంధీజీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి తొలగించాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఇంతకుముందు 100 శాతం కేంద్ర నిధులతో అమలైన పథకాన్ని ఇప్పుడు రాష్ట్రాలు 40 శాతం భరించేలా మార్చడం వల్ల రాష్ట్రాలపై అదనపు భారం పడుతుందని విమర్శించారు. పథకం పేరు మార్పు పేదలపై అన్యాయం చేయడమేనని, ఇది పేదల వ్యతిరేక బిల్లు అని ఆయన పేర్కొన్నారు.

## షేక్ ఖాసింబికి ఘన సన్మానం



**చింతకాని, మహా:** నాగులవంచ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డులో 108 ఓట్ల మెజారిటీతో గెలిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి షేక్ ఖాసింబిని బైపాస్ రోడ్డు సెంటర్లోసన్మానించడంజరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందరబోయిన కొండలరావు అధ్యక్షత వహించారు. సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యంరవి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు ఎదజలిన 12వ వార్డు ప్రజలు బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం కార్యకర్తల కృషితో కాసింబీ ఘన విజయం సాధించారని, మూడు పార్టీ కార్యకర్తల ను,ఎస్ కే మీరాను అభినందించారు. బిఆర్ఎస్ పార్టీనాయకులు వంకాయలపాట సత్యనారాయణ మాట్లాడుతూ రైతుబంధు మహిళలకు ఇవ్వాల్సిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇవ్వాల్సిన మహాలక్ష్మి పథకం కింద 2500/-. మొదలైనపథకాలను తుంగలో తొక్కినది అన్నారు. సర్పంచి గా డబ్బు వెద జల్లి గెలిచిందని విమర్శించారు.

## తెలంగాణ నేటివిటీకి పట్టాభిషేకం







**ఖమ్మం, మహా:** తెలంగాణ మట్టి వాసనతో, ఇక్కడి యదార్థ సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిన చిత్రాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారని 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం మరోసారి నిరూపించింది. ఖమ్మం జిల్లా ఇల్లెందు నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథా చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడమే కాకుండా, విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంటోంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ సంస్కృతిని, స్థానిక కథలను వెలుగులోకి తెచ్చిన చిత్ర బృందాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా అభినందించారులి తెలంగాణ నేపథ్యంతో కూడిన చిత్రాలను ఆదరించడంలో ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారని 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం బాక్సాఫీస్ వసూళ్లతో నిరూపించింది. ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం, నవంబర్ 21న విడుదలైనప్పటి నుండి థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. కొత్త దర్శకుడు సాయిలు కంపాటి దర్శకత్వ ప్రతిభ, అఖిల్ రాజ్ మరియు తేజస్విని రావుల నటన ప్రేక్షకులను కట్టిపడేశాయి.



## కిరణ్ కుమార్‌ని అభినందించిన జర్నలిస్టులు

**తల్లాడ, మహా:** తల్లాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మల్లవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టు మిత్రులు. ఈ కార్యక్రమంలో ఏపూరి రాజారావు టీవీ9, రవితేజ అక్కి శెట్టి ఏబీఎన్, ఎక్కిరాల శ్రీనివాసరావు టీవీ5, ఆంధ్రప్రభ రీజనల్ మేనేజర్ దాసరి శ్రీనివాసరావు, జర్నలిస్టు వార్త నర పోగు ప్రసాద్, భూక్య అంజి, మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, రేగళ్ల శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వాహనాలకు రేడియం స్టిక్కరింగ్ తప్పనిసరి

**పినపాక,మహా:** వాహనాలకు నెంబర్ ప్లేట్లు, వాహనాలకు ముందు వెనుక భాగంలో రేడియం స్టిక్కరింగ్ తప్పనిసరిగా వేయించాలని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం రాత్రి మండల పరిధి ఈ బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఎస్ఐ సురేష్ తో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాల ధ్రువపత్రాలు పరిశీలించారు . అతిగా వేగంతో వాహనాలు నడపవద్దని యువతకు సూచించారు. రాత్రి వేళలో ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కరింగ్ ట్రాక్టర్ యజమానులు వేయించాలన్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీలలో జిల్లా లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలలో 8 కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించనున్నారని తెలిపారు. పోటీల ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించబడుతుందని తెలిపారు. మొదటిరోజు పోటీలు ముఖ్య అతిథులచే ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని చెప్పారు. రెండు రోజుల పాటు వివిధ జట్లు వ్యక్తిగత క్రీడా ఈవెంట్లు నిర్వహించనున్నాయని తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలను ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు కొత్తగూడెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
19-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోల మృతి

**చర్ల, మహా:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య గురువారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. గొల్లపల్లి అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ప్రస్తుతం కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. సుక్మా జిల్లాలోని గొల్లపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో స్థానిక పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బలగాలు అడవిని జల్లెడ పడుతుండగా, మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, ఆపరేషన్ ముగిసిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని భద్రతా బలగాలు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే.

## సారపాక సర్పంచ్ ఉప సర్పంచ్లకు ఘన సన్మానం



**బూర్గంపహాడ్ మహా:** సారపాక గ్రామపంచాయతీ పరిధిలో మూడో వార్డులో ఇటీవల నూతనంగా ఎన్నికైన వాటి సభ్యురాలు భాలి కనక రత్నం, శ్రీహరి దంపతుల ఆధ్వర్యంలో సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్ లను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, గోనె దారుగా, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం అభివృద్ధికి జాగృతి కార్యాచరణ

**మణుగూరు, మహా:** మణుగూరులో ఇటీవల మృతి చెందిన తెలంగాణ జాగృతి నాయకురాలు కారంగుల మల్లీశ్వరి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, జనంబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 13 జిల్లాల పర్యటనను పూర్తి చేశామని, ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కొత్తగూడెంలో రెండు రోజుల పాటు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జాగృతి బృందం పర్యటిస్తుందని వెల్లడించారు. గతంలో కొత్తగూడెంలో పుట్టిన వారికి ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదని అనుకునేవాళ్లమని, కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చాలా కంపెనీలు మూతపడటం, పెద్ద పరిశ్రమలు కొత్తగా ఉద్యోగాలను ఇవ్వకపోవడం వల్ల స్థానికులకు అవకాశాలు తగ్గిపోయాయని చెప్పారు. ఇండస్ట్రీయల్ కారిడార్‌లో కొత్త కంపెనీలు రాకపోవడం జిల్లాకు తీవ్ర నష్టం కలిగిస్తోందని విమర్శించారు. కొత్తగూడెంలో ఉన్న సుమారు 12 లక్షల మంది ప్రజల అభివృద్ధే లక్ష్యంగా జాగృతి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని, అందులో భాగంగానే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని కవిత తెలిపారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు, హెచ్ఎంఎస్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**భద్రాద్రి బ్యూరో, మహా:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిం దని ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి ఆయువు పట్టని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాదని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా కుట్రలతో వ్యవహరించిందని కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదే అని ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్(భద్రాచలం), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), దినారాయణ(అశ్వారావుపేట), రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు

పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

### కార్యకర్తలకు భరోసా.. 'నేనున్నానంటూ' హామీ

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. "మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా" అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

### హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు.**

## మంత్రి పొంగులేటి చేతుల మీదుగా సర్పంచులకు సన్మానం

**చర్ల, మహా:** మండల పరిధిలోఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదగా కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో ఘన సన్మానం అందుకున్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 15 మంది సర్పంచు లకు ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం చేశారు. గ్రామపంచాయతీలో అభివృద్ధికి సర్పంచులు ఉప సర్పంచ్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించినట్లు వారు మహా పత్రిక కు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల పి ఏ సి ఎస్ చైర్మన్ పరుచూరి రవి, చర్ల మండలం నాయకులు చీమలమర్రి మురళి, పోలిన లంక



రాజు, ఇర్ప వసంత్, కొసరాజు కుమార్ రాజా, పొట్రూ బ్రహ్మానంద రెడ్డి, బోర పెద్ది రెడ్డి, ముమ్మినేని అరవింద్, గుండేపూడి సతీష్, మాత పండు, తదితరులు పాల్గొన్నారు.

# 50ఏళ్ల తరువాత కాంగ్రెస్ విన్

- నేలపట్లలో 50ఏళ్ల చరిత్రను తిరగరాసిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ పై కాంగ్రెస్ అభ్యర్థి ఉత్కంఠ విజయం
- అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**కూసుమంచి, మహా:** కమ్యూనిస్టు అడ్డ నేలపట్ల గ్రామం.. అర్థశతాబ్ధం పాటు కమ్యూనిస్టులు పాలించిన గడ్డ అది.. 50ఏళ్ల నుంచి ఆ గ్రామాని పరిపాలిస్తూ కంచుకోటగా నిలబడింది.. అలాంటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసింది.. 50ఏళ్ల చరిత్రను తిరగరాసింది.. మూడురంగుల జెండా పంచాయతీపై ఎగిరింది.. పంచాయతీ పీఠం పై హస్తం గుర్తు పాగా వేసింది.. దీంతో కాంగ్రెస్ శ్రేణుల 50ఏళ్ల కల నేరవేరింది.. కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకల శోభన్ బాబు ఉత్కంఠ పోరులో విజయం సాధించాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం అంతాఇంతా కాదు.. పట్టరాని సంతోషంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. 50ఏళ్ల తరువాత పంచాయీ గెలిచిన నేలపట్ల గ్రామం పై ప్రత్యేక కథనం. కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామ పంచాయతీ 60ఏళ్ల క్రితం పంచాయతీగా ఏర్పడింది.. మొదటిగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటికి, ఆ తరువాత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు విజయం సాధించాయి. సుమారుగా 50ఏళ్ల పాటు నేలపట్ల పంచాయతీ బోర్డును వరసగా పదిసార్లు గెలుస్తూ నేలపట్ల గ్రామ పంచాయతీని కాపాడుకుంటూ వచ్చాయి. అనేక దఫాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా కమ్యూనిస్టు పార్టీలు తమ స్థానాన్ని కాపాడుకుంటూ వచ్చాయి. టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా కమ్యూనిస్టులు తమ ప్రాధాన్యతను కాపాడుకున్నాయి. గత పంచాయతీ ఎన్నికల్లో కూడా సీపీఎం పార్టీ గెలవగా, కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలైయ్యారు. కమ్యూనిస్టులను ఓడించేందుకు ఆనాడు అనేక మంది మంత్రులు, ముఖ్యనాయకులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఎవరి తరం కాలేదు. కానీ..

### 50ఏళ్ల తరువాత గెలిచిన కాంగ్రెస్..

నేలపట్ల గ్రామం పంచాయతీగా ఏర్పాటు అయిన నాటి నుంచి ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. ప్రతి సారి జరిగే పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలే గెలిచేవి. వరసగా 10 సార్లు కమ్యూనిస్టు పార్టీలు నేలపట్ల గ్రామంలో ప్రాతినిధ్యం వహించాయి. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతూ ఉండేది. కానీ ఈ సారి మాత్రం కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలపైపై చెయ్యి సాధించింది. బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ఉమ్మడి అభ్యర్థి లింగయ్యపై టీడీపీ, సీపీఐ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శోభన్ బాబు మం స్వల్ప ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. దీంతో 50ఏళ్ల కమ్యూనిస్టు చరిత్రకు పుల్ స్టాఫ్ పడింది.. 50ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ కల నేరవేరింది. కమ్యూనిస్టుల కోటకు బీటలు వారింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలకబత్తిని రామారావు దంపతులు, నూకల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, డీటీపీ, సీపీఐ పార్టీ నాయకులు ఉమ్మడిగా కలిసికట్టుగా పనిచేసి నేలపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారు.

### కలిసికట్టుగా పనిచేయడం వల్లనే ఫలితం

**గ్రామ పంచాయతీ ఏర్పాటైన నాటి నుంచి మా గ్రామంలో కాంగ్రెస్ ఒక్కసారి గెలవలేదు. నాకు తెలిసిన వరకు 50ఏళ్ల తరువాత మొదటి సారి నాతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినట్లైంది. కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ పార్టీ శ్రేణులు అందరు ఐక్యంగా ఉండి కష్టపడి పనిచేయడం వల్ల మంచి విజయం సాధించాము. పార్టీ శ్రేణులకు, మా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నాను. 50ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా సంతోషంగా ఉంది.**

**- శోభన్ బాబు, సర్పంచ్, నేలపట్ల**



### సంబరాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు

**నేలపట్ల గ్రామంలో 50ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగితేలారు. పట్టరాని సంతోషంతో పార్టీ శ్రేణులు ఊగిపోతున్నారు. 50ఏళ్ల పాటు పోరాటం చేసిన ఫలించని కాంగ్రెస్ ఫలితం, ఈ సారి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలితం సాధించింది. అద్భుతమైన విజయం సాధించుకుని వచ్చి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గిఫ్ట్ గా అందించారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ శోభన్ బాబు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ పార్టీ నాయకులను అభినందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలను కచ్చితంగా అమలు చేద్దామని హామినిచ్చారు. మీ కష్టానికి ఫలితం కచ్చితంగా అందిస్తానని మంత్రి హామినివ్వడంతో ఒక వైపు గెలుపు, మంత్రి అభినందనలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టరాని సంతోషంలో మునిగిపోయారు.**

## ధర్మతండా సర్పంచ్‌ని అభినందించిన మంత్రి పొంగులేటి





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని ధర్మతండా పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన జర్పుల కిరణ్మయి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని మంత్రి క్యాంఫ్ కార్యాలయంకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాగా, ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతలును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. నిత్యం ప్రజలతో ఉండాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేసేందుకు పనిచేయాలని సూచించారు. అన్ని పనులు పూర్తి చేస్తామని హామినిచ్చారు. నిజాయతీగా, నిబద్ధతగా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేశ్వరరావు, జర్పుల సురేష్, కుమార్, బానోతు నాగేశ్వరరావు, సుమన్, సురబీ తదితరులు హాజరైయ్యారు.

## మూడో సారి ముడిపడిన ఉప సర్పంచ్ ఎన్నిక!



**నేలకొండపల్లి, డిసెంబర్ 18 మహా:** చెరువుమాదారం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠభరితంగా సాగిన వ్యవహారంలో మూడో సారి ముడిపడింది.. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం పంచాయతీ సర్పంచ్ గా బీఆర్ఎస్ కు చెందిన అమరగాని యల్లయ్య ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నిక కు పోటీ తీవ్రం కావటంతో అకస్మిక ఎన్నిక ను గురువారం నిర్వహించారు. పంచాయతీ లో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ కు 6 వార్డులు, బీఆర్ఎస్ కూటమి కి 6 వార్డులు వచ్చాయి. సర్పంచ్ ఓటు తో బీఆర్ఎస్ చీ కూటమి కి ఉప సర్పంచ్ పదవికి దక్కునున్నది. కానీ పొత్తులో భాగంగా సీపీఎం కు చెందిన వారికి ఇవ్వాలని ఆపార్టీ పట్టుబట్టటంతో ఎన్నిక రెండు పర్యాయాలు వాయిదా పడింది. గురువారం ప్రత్యేక ఆకస్మిక సమావేశం ను నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి గా మండల విద్యాశాఖాధికారి గా బీ.చలపతిరావు ను నియమించారు. ప్రత్యేకాధికారిగా తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ను ఏర్పాటు చేశారు. పోలీస్ పహారా సమక్షంలో ఎన్నిక ను పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బీఆర్ఎస్–సీపీఎం మధ్య చర్చలు జరిగాయి. బీఆర్ఎస్ కు చెందిన 8.వ వార్డు కు చెందిన సభ్యుడు నందిగామ వెంకటరత్నం తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ సభ్యులకు ఓ సభ్యుడు జత కడితే ఉప సర్పంచ్ పదవి కొట్టుకపోయే అవకాశం ఉండటంతో చివరకు ఎట్టకేలకు బీఆర్ఎస్ నాయకులు నందిగామ వెంకటరత్నం కు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు అంతా ఒకేసారసి పంచాయతీ కార్యాలయం కు చేరుకున్నారు. కాంగ్రెస్ కు చెందిన సభ్యులు ఆ తరువాత రావటంతో ఎన్నిక ఏం జరుగుతుందోనని ఇరు పార్టీల మధ్య తీవ్ర ఉత్కంఠత నడిచింది. మొత్తం మీద 8 వ వార్డు కు చెందిన నందిగామ వెంకటరత్నం ను సర్పంచ్ అమరగాని యల్లయ్య ప్రతిపాధించారు. 9 వ వార్డు సభ్యుడు కొచ్చెర్ల పుల్లయ్యాయ బలపరిచారు. సింగిల్ నామినేషన్ కావటంతో ఉప సర్పంచ్ గా వెంకటరత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఈ ఎన్నిక వద్ద గ్రామంలో రెండు పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశంతో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

## వైద్య సిబ్బంది శ్రమదానం..



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ గురువారం నిర్వహించే శ్రమదానం, పరిశుభ్రత, పచ్చదనం, సమిష్టి భోజనం కార్యక్రమంలో భాగంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్ర సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి లేని ఆనందదాయకమైన పని ప్రదేశాన్ని రూపొందించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్, సహాయక నర్సులు, మధ్యస్థ స్థాయి ఆరోగ్య సేవకులు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అస్తమించిన కలం వీరుడు



**అశ్వాపురం/మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ రిపోర్టర్ జిల్లేపల్లి గోవర్ధనాచారి ఆకస్మికంగా మృతి చెందారు. పత్రిక రంగంలో ఎన్నో ఏళ్లుగా సేవలందించిన ఆయన జిల్లా వ్యాప్తంగా విశేష గుర్తింపు పొందారు. విలేకరిగా మాత్రమే కాకుండా పురోహితుడిగా కూడా చుట్టుపక్కల గ్రామాల్లో సుపరిచితుడైన గోవర్ధనాచారి యువ విలేకరులకు మార్గదర్శకుడిగా నిలిచారు. మణుగూరు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఎం శ్రీనివాసరావు, విజయ్, పూజారి చందు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి మండల ఉపసర్పంచ్‌లు

**కారేపల్లి, మహా :** సింగరేణి మండలంలో ఉపసర్పంచ్‌ల ఎన్నికను గురువారం అదికారులు నిర్వహించారు. ఎన్నికల జరిగిన 35 పంచాయతీలకు సంబంధించి ఉపసర్పంచ్‌లు అధికారులు ప్రకటించారు. అప్పాయిగూడెం ఉపసర్పంచ్‌గా ఎట్టి సంధ్యారాణి, భాగ్యనగం తండా గుగులోత్ బిక్కులా, బాజుమల్లాయి గూడెం పోతురాజు ఉపేంద్ర, భజ్యాతండా భూక్యా మోహన్‌రావు, చీమలపాడు గుజ్జర్లపూడి స్వాతి, చిన్నమడెంపల్లి ఎజ్జు స్వర్ణలత, దుబ్బతండా భూక్యా బాబి, గాదెపాడు నన్నెబోయిన ఉపేందర్, గంగారంతండా తేజావత్ శ్కెలజా, గేటుకారేపల్లి కందుల శ్రీనివాసరావు, గేటురేలకాయలపల్లి ధర్మసోత్ కోటేష్, గుంపెళ్లగూడెం భూక్యా శంకర్, గుట్టకిందిగుంపు మహమ్మద్ ప్రవీణ్, జ్కెత్రాంతండా పోలెబోయిన నర్సింహరావు, కోమట్లగూడెం జాగటి మౌనిక, కొమ్ముగూడెం పూనెం రమ, మాధారం బానోత్ మంగ, మంగళితండా బానోత్ మల్సూర్, మాణిక్యారం భూక్యా సునిత, మొట్లగూడెం తాటి రామారావు, నానునగర్‌తండా దారావత్ లాలు, పాత కమలాపురం బానోత్ స్వాతి, పాటిమీదిగుంపు తాటి మంజుల, పేరుపల్లి మల్లెల పావని, పోలంపల్లి గుగులోత్ సర్వన్, రావోజితండా పొదెం సావిత్రి, రేగులగూడెం ఆవుల సత్యనారాయణ, రేలకాయలపల్లి జర్పుల కస్నా, సీతారాంపురం మర్సకట్ల నాగేశ్వరరావు, సింగరేణి పెద్దమ్మ భాగ్యలక్ష్మి, సూర్యతండా దారావత్ సునిత, తొడితలగూడెం దొనకొండ సుస్మిత, ఉసిరికాయలపల్లి పొడుగు విజయ, విశ్వనాధపల్లి బమ్మల ధనమ్మ, ఎర్రబోడు కడియాల రమాదేవి లను ఎన్నికైనారు. వీరికి అధికారులు ధృవీకరణ పత్రాలు అందజేశారు.





# ఏసీబీకి చిక్కిన సింగరేణి ఆర్ఐ

## ఫామిలీ సర్టిఫికెట్ కు లంచం డిమాండ్

**కారేపల్లి, మహా :** ఫామిలీ సర్టిఫికెట్ ఇవ్వటానికి లంచం డిమాండ్ చేసిన సింగరేణి మండలం ఆర్ఐ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్న ఘటన గురువారం కారేపల్లిలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలానికి చెందిన బాధితుడు ఫామిలి సర్టిఫికెట్ కోసం మీ సేవాలో దరఖాస్తుచేసుకున్నాడు. ఆ దరఖాస్తును జీపీవో ధృవీకరించి రిపోర్టు ఇచ్చారు. దానిని ఆర్ఐ ధృవీకరించి పై అధికారికి పార్వడ్ చేయాల్సి ఉంది. ఆ పనికి రెవిన్యూ ఇన్స్‌పెక్టర్%-%2 గా పని చేస్తున్న దౌలూరి శుభకామేశ్వరి దేవి బాధితుడిని రూ.10వేలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీ అశ్రయించాడు. ఏసీబీ విచారిస్తున్న సందర్భంగా చెక్ పోస్టు ఎలక్షన్ డ్యూటీలో కూడా బాధితుడిని రూ.10వేలు డిమాండ్ చేసింది. గురువారం బాధితుడు తహసీల్దార్ కార్యాల యానికి వచ్చి ఆర్ఐకు ఫోన్ చేసి నేను కార్యాలయానికి వచ్చానని తెల్పగా ఇంటికి రావాలని ఆర్ఐ చెప్పటంతో బాధితుడు ఆర్ఐ శుభకామేశ్వరి దేవి ఇంటికి వెళ్లి లంచం రూ.10 వేలు ఇస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఆర్ఐ చేతులు కలర్ పరీక్ష చేయగా అది పాజిటీవ్ వచ్చిందని, సైంటిపిక్ ఎవిడెన్స్ క్లియర్‌గా ఉన్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా తాము చేయాల్సిన పనికి సేవా, వస్తు, ధన రూపేనా ప్రతిఫలం అడిగినా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గాదెపాడు నూతన సర్పంచ్ రంజిత్ కుమార్

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా రంజిత్ కుమార్, గురువారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను కొత్తగూడెం లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ రంజిత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ గాదెపాడు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన సర్పంచ్ మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆశీర్వాద బలం తనకు ఎల్లవేళలా ఉండాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ పంచాయితీని అభివృద్ధి చేయడంలో తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా రంజిత్ కుమార్ తెలిపారు.



## పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తా

### కోమట్లగూడెం సర్పంచ్ ఎర్రిపోతు జయసుధ



**కారేపల్లి, మహా:** గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని కోమట్ల గూడెం గ్రామ సర్పంచిగా ఎన్నికైన ఎర్రిపోతు జయసుధ అన్నారు. కోమట్లగూడెం గ్రామంలో గురువారం మాట్లాడుతూ పంచాయతీ సర్పంచిగా ఎన్నికకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించేందుకు పాటుపడతానన్నారు. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ సౌకర్యం ఉండేలా చూస్తానన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడంతోపాటు ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాపా చంద్రశేఖరరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలుతున్నాయి

## రేగా కాంతారావు

- గంజాయి, గుడుంబా, రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్ల లో కుర్చీలు ?
- జిల్లాలో ఇసుక,గంజాయి గుడుంబా,డ్రగ్స్ మాఫియా దొంగల ముఠాలు రెచ్చిపోతున్నాయి
- ఎమ్మెల్యేలు లక్షలు తీసుకొని అధికారులకు పోస్టింగ్స్ ఇస్తే సమాజం ఇలానే ఉంటది
- జిల్లా పోలీసుల వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా

**పినపాక, మహా:** నేడు ఇసుక, గంజాయి, గుడుంబా, డ్రగ్స్ మాఫియాల కేంద్రంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జిల్లాలో నేరగాళ్లు, రౌడీ సీటర్లు రెచ్చిపోతుంటే పాలకులు, మంత్రులు మాత్రం చేతులు దులుపుకుంటున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు.ఎమ్మెల్యేలు లక్షలు తీసుకొని అధికారులకు పోస్టింగ్స్ ఇస్తే సమాజం ఇలానే ఉంటది అని ఎద్దేవ చేశారు.దొరికిన గంజాయి దొంగలను పోలీస్‌లే తప్పిస్తున్నారు అని ఆరోపించారు.





## సర్పంచ్ ఉమాదేవినీ అభినందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ, మహా:** తల్లాడ మండలం గొల్లగూడెం సర్పంచ్ కోడూరు. ఉమాదేవి (వీరకృష్ణ) గెలుపు పట్ల శుభాకాంక్షలు తెలిపిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం లో సండ్ర వెంకటవీరయ్య నివాసం లో వీరకృష్ణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసినారు.ఈ కార్యక్రమం లో గొల్లగూడెం గ్రామ నాయకులు ఇస్నేపల్లి. అశోక్, వీరయ్య, ఉపసర్పంచ్ తోటపల్లి. నాగలక్ష్మీ, విలసాగరం. వెంకట్రావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కోడూరు.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ దయానంద్ కలిసిన లక్ష్యంపురం గ్రామస్తులు

**తల్లాడ, (మహా):** తల్లాడ మండలం లక్ష్మీపురం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచినా సర్పంచ్ మినపనూరిఅచ్చుమ్మ. సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ ని మర్యాద పూర్వకం గా కలవటం జరిగింది ఈ కార్యక్రమం లో వైస్ సర్పంచ్ బండి బాలశౌరి, ఈ గ్రామ వార్డ్ నెంబర్లుఅందరూ కలిసి సత్కారించడం జరిగింది ఈ కార్యక్రమం లో శీలం శ్రీనివాస్ రెడ్డి, ఈలపోలు నాగార్జున్, మరియమ్మ, ఓబులు సీతారామిరెడ్డి, నాగలక్ష్మి, గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులూ పాల్గొన్నారు.



## పీహెచ్‌సీలలో శ్రమదాన కార్యక్రమం



**పినపాక,మహా:** జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భద్రాది కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి తుకారామ్ రాథోడ్ ఆదేశాల మేరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పినపాక మండలం జానంపేట, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ లు, వైద్య సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది మొత్తం ఒకే చోట కూర్చొని భోజన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల పరిశుభ్రత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత కీలకమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తూ, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేషారత్నం , బి. నాగమల్లేశ్వరరావు , ఫార్మసీ ఆఫీసర్ బి. రవీంద్రబాబు, పీహెచ్‌సీ సిబ్బంది, అన్ని సబ్‌సెంటర్ల ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 21న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చెయ్యాలి




**బూర్గంపాడు,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్టులలో ఈనెల 21న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. రాజీ చేసుకోవడానికి అవకాశం ఉన్న కేసులు లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న న్యాయమూర్తి



**భద్రాచలం మహా:** మరోసారి మానవత్వం చాటుకున్న భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి వి.శివ నాయక్ గురువారం ప్రధమ శ్రేణి న్యాయస్థానానికి ఒక కేసు లో హాజరైన అర్జీదారు తన అంగవైకల్యం వలన కోర్టు మెట్టు ఎక్కి కోర్ట్ హాల్ లోకి రావడం వీలు పడలేదు. ఈ విషయం గమనించిన భద్రాచలం జ్యుడిషియల్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి వి.శివనాయక్ తనే స్వయంగా అర్జీదారు వద్దకి వచ్చి అతని వాంగ్మూలం తీసుకున్నారు. న్యాయమూర్తి చేసిన ఈ మంచిపనిని న్యాయవాదులు, ఇతర అర్జీదారులు అభినందించారు. గతంలో కూడా ఎన్నోసార్లు అనారోగ్యం, అంగవైకల్యంతో బాధ పడుతూ, కోర్ట్ హాల్ లోపలకి రాలేని పరిస్థితులు ఉన్న కొంతమంది అర్జీదారుల వద్దకి న్యాయమూర్తి వి.శివ నాయక్ స్వయంగా వచ్చి వారి వాంగ్మూలం తీసుకోవడం జరిగింది.

## తల్లాడ పట్టణంలో తొలిసారి ఎగిరిన కాషాయపు జెండా



**తల్లాడ, మహా :** స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటిన బిజెపి ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ సతీమణి పెరిక స్వర్ణలత గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఒంటరి పోరాటంలో గెలిచిన కాషాయం తల్లాడ పట్టణంలో సర్పంచ్ మరియు వార్డు ల పంచాయతీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నుంచి మేజర్ గ్రామపంచాయతీ లో 7 వ వార్డుకు పోటీ చేసిన తల్లాడ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ సతీమణి శ్రీమతి పెరిక స్వర్ణలత సుమారుగా 100 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన 7 వ వార్డు ప్రజలకు మరియు నాయకులకు కార్యకర్తలకు మిత్రులకు హృదయపూర్వక నమస్కారాలు వారు తెలియజేయడం జరిగింది